

ఆ రోజు మామూలుగానే సూర్యుడు తూర్పున ఉదయించాడు! కాని, ఆ ఊళ్ళో మాత్రం భయంకరంగా ఉదయించాడు!

లెక్చరర్ గోపాలరావును స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ నాగరాజు హత్య చేసి పారిపోయాడన్న వార్త మోసుకొస్తూ ఉదయించాడు సూర్యుడు. దాంతో ఆ ఊరంతా అతనిలాగే ఎర్రగా మండిపోతోంది.

పట్టుమని పది నిముషాల్లో యీ

# నేనొక్కడ్నే నాస్తికుడ్నైతే!?



కథా నిలయం

— కిళ్లాన మోహన్‌బాబు

వార్త పది మైళ్ళ వరకూ యిట్టే వ్యాపించింది. అక్కడి ప్రజలందరిలో ఆశ్చర్యాన్నీ, ఆవేశాన్నీ, ఆందోళననీ కల్గించింది. ఇంతకీ అసలు కారణం ఏమిటన్న సందేహం అందరికీ కలిగింది.

ప్రతి ఒక్కరూ మరొకర్ని యీ విషయం గురించి అడిగారు. వారు తెలుసుకున్న దేమిటంటే- ఆ లెక్చరర్‌కీ యీ స్టూడెంట్‌కీ గత మూడేళ్ళుగా పడడం లేదనీ- అంచేత ఆ స్టూడెంట్ బియ్యే పరీక్షల్లో 'వాచింగ్'కి వెళ్ళినప్పుడు పరీక్షయిన తరువాత

పేపర్లు కడుతున్నప్పుడు ఆ నాగ రాజు పేపరు అన్యాయంగా ఆ లెక్చరర్ కొట్టివేశాడనీ—రిజల్ట్సు వచ్చిన తరువాత తను రాసిన పేపర్లో సున్నా మార్కులు రావ డంతో ఆశ్చర్యపోయిన నాగరాజు యూనివర్సిటీలో తన పే ప రు తీయించి చూసి ఆవేశంతో ఆ లెక్చరర్‌ని హత్య చేశాడనీనూ!

ఉదయం సరిగ్గా పది గంట లయింది.

కాలేజీ వాతావరణం చాలా కోలా హలంగా ఉంది. లెక్చరర్స్ ఒక్కొక్కరే చేరుకుంటున్నారు. వారిముఖాల్లో భయం, నీరసం, అవ మానం కొట్టొచ్చినట్టు కనిపిస్తు న్నాయి.

ఎక్కడ చూసినా ఈ విషయమే మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో ప్రిన్సిపాల్ రిక్షాలో కాలేజీ కొచ్చాడు.

వెంటనే 'కండొలెన్స్ మీటింగ్' పెట్టాడు.

అందరూ వచ్చి ఆ భయంకర మైన నిశ్శబ్దంలో కూర్చున్నారు. ప్రిన్సిపాల్ మొదటిసారిగా లేచి గొంతు సవరించుకున్నాడు.

"మన కాలేజీలో యిలాంటి సంఘటన జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. మనతో యింత కాలం పనిచేసిన గోపాలరావు మనలో ఒక లేడు అన్న వార్త నేను నమ్మలేక పోతున్నాను. అదీ కాక, అతను హత్య చేయబడడం మనం భరించ లేని చేదు నిజం! ఒక స్టూడెంట్‌తో లెక్చరర్ హత్య చేయబడడం దారుణం! గోపాలరావు ఎంతో నిజాయితీ గల వ్యక్తి. మన స్టాఫ్ సెక్రెటరీగా అతను చేసిన సేవలు మరువలేనివి. అలాంటి వ్యక్తి నాగ రాజు పేపరు ఎందుకు కొట్టా డన్నది మనందరికీ అర్థం లేని సమస్యగా మారింది. ప్రస్తుతానికది అనవసరం. మనం ఎంత ఏడ్చినా అతను తిరిగి రాడు. ఇంత కాలం మన కాలేజీ ఎంతో క్రమశిక్షణతో నడుస్తోంది. ఇప్పుడిలా జరగడం నిజంగా దురదృష్టకరం.

"నాకు దుఃఖంతో మాటలు రావడం లేదు. అతని కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతి తెలియ జేస్తూ, అతని ఆత్మకు శాంతి చేకూ రాలని దేవుని ప్రార్థిస్తూ ముగిస్తు న్నాను" అని కూర్చున్నాడు.

ఆ తరువాత మరికొందరు లెక్చరర్స్ మాట్లాడారు. వారి మాటల్లో ఆవేదన, బాధ, దుఃఖం కట్టలు తెంచుకు ప్రవహించాయి! కొందరు ఆ దుఃఖాన్ని ఆపుకోలేక

మధ్యలో ఏడుస్తూ, స్టేజి దిగి పోయారు కూడా!

ఆ రోజు సెలవు దినంగా ప్రకటిస్తూ తీర్మానించారు.

ఈ వార్త వెంటనే స్టూడెంట్స్‌కి తెలిసిపోయింది. వారిలో కలకలం బయలుదేరింది!

ఆ సెలవు రద్దు చేయాలనీ, క్లాసులు వెంటనే జరగాలనీ కొత్త నినాదం ప్రారంభించారు.

ప్రిన్సిపాలూ, లెక్చరర్స్ యీ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోయి రూమ్‌లోంచి బయటకొచ్చారు. అప్పటికే విద్యార్థులంతా ఒక చోట గుమిగూడి చాలా ఉద్రేకంగా కన్పించారు.

"మాకు సెలవు వద్దు!"

"కేన్సిల్ దిస్ హాలీడే!"

"విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయాలని ప్రయత్నించిన మాష్టర్లకి సరైన శిక్ష అదే!" అన్న పెద్ద ఎత్తున కేకలు ఆకాశాన్నంటుతున్నాయి.

ప్రిన్సిపాల్ వెంటనే వాళ్ళ మధ్యకు వెళ్ళాడు.

"విద్యార్థులారా! ఆవేశంగా ప్రవర్తించవద్దు. ఒక లెక్చరర్ గానీ, స్టూడెంట్‌గానీ చనిపోతే సెలవు యివ్వడం ఆనవాయితీ. వెంటనే యిళ్ళకు వెళ్ళండి" అని గట్టిగా అన్నాడు. అయినా ఫలితం శూన్యం.

"నో! ఆ టీచరు మామూలుగా చనిపోలేదు. చేసిన పాపానికి శిక్ష అనుభవించాడు. అంచేత సెలవు అనవసరం! వెంటనే క్లాసులు జరగాలి. లేకపోతే మేమేం చేస్తామో మాకే తెలియదు" అని ఆవేశంగా అరిచాడు స్టూడెంట్స్ యూనియన్ సెక్రెట్రీ.

ప్రిన్సిపాల్ వెంటనే తన రూమ్ లోనికి వెళ్ళి కమిటీ ఛైర్మన్ అహోబలరావుకి ఫోన్ చేసి పరిస్థితి వివరించాడు.

వెంటనే క్లాసులు 'కండక్ట్' చేయమని ఆదేశాలొచ్చాయి అట్నుంచి.

ప్రిన్సిపాల్ బయటకొచ్చి లెక్చరర్స్‌కి యీ వార్త చెప్పాడు చల్లగా.

అదిరిపోయారు లెక్చరర్స్.

ఇదెక్కడా వినలేదని హతాశు లయ్యారందరూ!

'ఒక లెక్చరర్ చనిపోతే అతని పట్ల మనం చూపవలసిన గౌరవం, మర్యాద యిదా?' అని మనసులో అనుకున్నారు గాని, దాన్ని బయట పెట్టే ధైర్యం వాళ్ళకు లేక పోయింది. ఆ ధైర్యం వాళ్ళ నాయకుడు గోపాలరావుతోనే చచ్చి

పోయింది పూర్తిగా.

మామూలుగా బెల్లు మ్రోగింది! చేసేదేమీ లేక మవునంగా, నిర్జీవంగా క్లాసుల్లోకి వెళ్ళారు. వెళ్ళి కుర్చీల్లో కూలబడిపోయారు. వాళ్ళ నోటమ్మట మాటలు రాలేదు. ఆ గంటంతా అందరూ అలాగే గడిపారు. ఆ తరువాత విద్యార్థులే వెళ్ళిపోయారు-తమ పంతం నెగ్గిందన్న గర్వంతో.

ఆ తరువాత అందరు లెక్చరర్స్ కలిసి చనిపోయిన గోపాల రావు కుటుంబాన్ని పరామర్శించడానికి వాళ్ళింటి వైపు బయలుదేరారు.

అది పెద్ద పట్నం కాదు. అలాగని పల్లె కూడా కాదు. ఓ చిన్న సైజు పట్నం అది.

అక్కడ పచ్చని పైరులూ, పెంకుటిళ్ళు,అక్కడక్కడ డాబాలు, మరెక్కడో మేడలూ వున్నాయి. అలాంటి మేడలన్నిటిలో పెద్దది అహోబలరావు గారిది! ఆయనకి ఆఊళ్ళో ఎన్నో భూములున్నాయి. ఓ ఫ్యాక్టరీ ఉంది. పట్నంలో ఓ సినిమా హాలుంది. రెండు కార్లు న్నాయి. ఓ బొచ్చుకుక్క కూడా ఉంది. అతని వెనక పెద్ద 'చరిత్ర' ఉంది.

ఈ సదరు అహోబల రావు గారికి ఓ ఐదేళ్ళ క్రితం ఆ ఊళ్ళో ఓ కాలేజీ కట్టించాలనీ (ఊళ్ళో వాళ్ళ డబ్బుతోనే అనుకోండి!) దానికి తన పేరు పెట్టించాలనీ ఓ 'దుర్బుద్ధి' కలిగింది. వెంటనే ఆ ఊళ్ళో డబ్బున్న వారి పేర్లు ఓ కాగితం మీద రాసి వారి పేర్ల కెదురుగా అతను అంకెలు వేసి మూడు రోజుల్లో లక్ష రూపాయల చందా వసూలు చేసారు! మూడు నెలల్లో కాలేజీ కట్టించేసారు! ఊళ్ళోకి కాలేజీ వచ్చిందని అందరూ ఎంతో సంతోషించారు. మరో మూడు నెలల్లో ఓ భవనాల మంత్రిగారు వచ్చి ఓపెన్ చేసారు కూడా!

మొదటి సంవత్సరం లెక్చరర్స్‌కి పూర్తి జీతం ఇచ్చినట్టు సంతకం పెట్టించుకుని సగం జీతమే ఇచ్చినా, వారు సహించి ఊరుకున్నారు. కాని వారు 'పెళ్ళిళ్లు చేసుకున్న' ఫలితంగా కుటుంబాలు పెద్దవి కావడంతో ఆ సగం డబ్బు చాలకపోవడంతో తప్పనిసరిగా ఓ యూనియన్ పెట్టవలసి వచ్చింది.

దానికి యూనియన్ సెక్రెటరీగా కీర్తిశేషుడైన గోపాలరావు ఎన్నికయ్యాడు. అది అతడు చేసిన మొదటి నేరం.

దీంతో మండిపడిన కమిటీ ప్రెసిడెంటు శ్రీ అహోబలరావు

వరుసగా ఆరునెలలు జీతాలివ్వడం మానేసారు. వెంటనే గోపాలరావు ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించాడు. ఇది అతను చేసిన రెండవ నేరం.

దాంతో మూడో నేత్రం తెరచిన ఫాలాక్షునిలా శ్రీ అహోబల రావు కాలేజీకొచ్చి అందరినీ చెడామడా తిట్టారు. ఆ సమయంలో అతన్ని మొదటిసారిగా ఎదిరించి మాట్లాడాడు గోపాలరావు. అది అతను చేసిన మూడవ నేరం.

అంతే!

గోపాలరావు పాపం పండిపోయింది.

కాని, అతన్ని తెలివిగా దెబ్బ కొట్టడం ఎలా?

మూడు రాత్రులు ఈ విషయం గురించే స్కాచ్ విస్కీ మీద గడిపారు అహోబలరావుగారు. ఓ మెరుపులాంటి ఆలోచన వచ్చిందతనికి. ఆఖరి పెగ్గు తాగి పడుకున్నాడా రోజు.

ఆ 'మూడు రోజుల ఆలోచన' కార్య రూపం దాల్చేసరికి మూడు నెలలు పట్టింది. గోపాలరావుని అమాంతం పడగొట్టింది.

* * *

అదే రోజు రాత్రి—అంటే గోపాలరావు శవం మంటల్లో కాలి బూడిదైపోయిన రాత్రి-అహోబల రావు ఇంట్లోకి 'వేట్ 69 బాటిల్స్' తెప్పించబడ్డాయి. కాలేజీ ప్రిన్సిపాల్ ప్రత్యేక అతిథిగా ఆహ్వానించ బడ్డాడు. కాలేజీ కమిటీ మెంబర్స్ అంధరికీ 'మందు పార్టీ' అక్కడ అరేంజ్ చెయ్యబడింది.

రాత్రి తొమ్మిదయింది.

## మనవి

'పాఠకుల ఉత్తరాలు' శీర్షికకు ఉత్తరాలు వ్రాసే పాఠకుల్ని, కార్డుమీద వ్రాసి పంపవలసిందిగా కోరుతున్నాము.

—ఎడిటర్.

అడ్రస్:

పాఠకుల ఉత్తరాలు
'విజయ'
80-ధనలక్ష్మి కాలనీ,
మద్రాసు-600 026.

అప్పటికే నాలుగు రౌండ్స్ అయిపోయాయి.

అందరూ తాగి నోటికొచ్చినట్లు వాగుతున్నారు. ఇంతలో 'సైలెన్స్' అన్న గట్టి కేక వినపడింది. అది అహోబలరావు గారిది. ఆయనకు ఎంత మందు కొట్టినా అస్సలు 'కిక్కు' ఎక్కదు. ఎందుకంటే అప్పటికే ఎన్నో హత్యలు చేయించి మొద్దుబారిన అతని మెదడు తొందరగా దిమ్మెక్కదు.

"ఒళ్ళు పొగరెక్కి తిరగబడిన శత్రువు గోపాలరావు హత్య చేయబడ్డాడు. చీటికీ మాటికీ ఫండ్సనీ, లెక్కలనీ మనల్ని వేధించిన స్టూడెంట్ ప్రెసిడెంట్ నాగరాజు ఖైదీగా మారి రేపో, నేడో పోలీసుల చేతిలో చిక్కబోతున్నాడు. మనకున్న ఇద్దరు శత్రువుల్లో ఒకడు స్వర్గానికీ, మరొకడు దేశాటనకీ పోయారు. ఇహ మనకి అడ్డెవ్వరు? మన కాలేజీ ఫండ్స్‌కి నాధుణ్ణి నేనే! అహ్హహ్హా!...." అని గట్టిగా అరచి మరో రౌండు వేసుకున్నారు అహోబలరావుగారు.

మందు అలవాటు లేని ప్రిన్సిపాల్ మాత్రం ఈ దృశ్యాన్ని 'నోవాకోలా' బాటిల్ 'సిప్' చేస్తూ చూస్తున్నాడు. అతని ముఖం మాత్రం నిర్జీవంగా ఉంది. బియ్యే పరీక్ష అయినపుడు గోపాలరావుని నాగరాజున్న హాల్లోకి వాచర్‌గా వేసి, పరీక్షయిన తరువాత పేపర్ల బండిల్స్ కడుతున్నప్పుడు తనే అహోబలరావు సూచన మేరకు నాగరాజు ఆన్సర్ పేపరును రహస్యంగా కొట్టివేసిన సంఘటన జ్ఞాపకం వచ్చి అతని కంట్లోంచి రెండు కన్నీటి చుక్కలు రాలాయి.

తను చేసిన నేరానికి గోపాలరావు బలైనందుకు అతని హృదయం వేడెక్కిపోయింది.

వెంటనే అక్కడున్న మందు గ్లాసు తీసుకుని గడగడా తాగేసాడు. ఇలాంటి సంఘటనలు మరెన్నో ఊళ్ళల్లో జరుగుతున్నా ఏమీ చేయలేక చేతకాని వానిలా మిగిలిన ఆ దేవుడికి తన 'అస్థిత్వం'మీద తనకే నమ్మకం పోయి హఠాత్తుగా నాస్తికుడయిపోయాడు. మరి ఆ దేవుడే నాస్తికుడైతే....??? *

నిలయం

Edited & Published by VIJAYA BAPINEEDU

80, Dhanalaxmi Colony, Madras- 600 026, and

Printed by him at Vijaya Graphics;

210-Arcot Road, Madras-600 026. Phone: 422233